మేడ్చల్ కలెక్టరేట్‌లో పూలే జయంతి వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా బిసి కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. దీనిలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి టి.ఝాన్సీరాణి, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జి.వినోద్, డిఆర్‌డిఓ సాంబశివరావు, కలెక్టరేట్ ఎఒ ఎల్.రాంమోహన్‌లు,పలువురు బిసి ప్రతినిధులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలే చేసిన సేవలను పలువురు అధికారులు, ప్రతినిధులు పాల్గొని స్మరించారు.
ఈ సందర్భంగ జరిగిన కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పలువురు బిసి ప్రతినిధులు,కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు వి.వెంకట నర్సయ్య, జిల్లా బిసి సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

1.2 కిలోల గంజాయి పట్టివేత

మేడ్చల్, ఏప్రిల్ 11. ప్రభాతవార్త : గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని 1.2 కిలోల గంజాయిని మేడ్చల్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ ఎక్సైజ్ సీఐ నవనీత తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారని విశ్వనీయ సమాచారం మేరకు మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అస్సాం రాష్ట్రానికి చెందిన ఒమర్ అలీ (27) ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డాడు. అతని వద్ద 1.2 గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. కాగా అతను ప్రస్తుతం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో నివాసముంటు పరిసరా ప్రాంతంలో గంజాయిని విక్రహిస్తూ ఈజీ మనికి అలవాటుపడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ మన్సూర్, శ్వేత, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఉత్పత్తులు మాత్రమే విక్రయించాలి
-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

విజయ డెయిరీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: నాణ్యమైన, స్వచ్ఛమైన పాలతో తయారుచేసిన ఉత్పత్తుల ు మాత్రమే విక్రయించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆవరణలో విజయ తెలంగాణ పాల ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే విజయ డెయిరీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. విజయ డెయిరీ కేంద్రంలో నాణ్యమైన ఉత్పత్తుల ు మాత్రమే విక్రయించాలని యాజమాన్యానికి కలెక్టర్ సూచించారు. విజయ డెయిరీ కేంద్రం ద్వారా ఉత్పత్తుల ు ప్రజలకు అందించేందుకు వీలుగా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి మన దుకాణం, జిరాక్స్, స్టేషనరీ షాపుల ు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వస్తువుల విక్రయాల వివరాల ు అడిగి తెలుసుకున్నారు.
విజయ డెయిరీ కేంద్ర ప్రారంభోత్సవంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డీఎస్సీ డబ్లూఓ మల్లేశం, సిపిఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన స్లాట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

మేడ్చల్, ఏప్రిల్ 11. ప్రభాతవార్త : భూముల రిజిస్ట్రేసన్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్‌బుకింగ్ విదానాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ మేడ్చల్ జిల్లా రిజిస్టార్‌కు మేడ్చల్ డాక్యుమెంట్ రైటర్లు వినతిపత్రాన్ని అందజేశారు. స్టాట్ బుకింగ్‌లో అనేక ఇబ్బందులు ఉన్నాయని, ఈ విదానంలో దస్తావేజు తయారు చేయడానికి తగిన అనుభవం కలిగిన దస్తావేజు లేఖరులు తయారుచేస్తున్నా కొత్త సమస్యలు తలెత్తుతున్నాయని వినతిలో పేర్కొన్నారు. పాత పద్దతిలోనె రిజిస్ట్రేషన్ విదానాన్ని కొనసాగించాలని కోరారు.

సిసి కెమెరా వంద మంది పోలీసులకు సమానం

కీసర,ఏప్రిల్11,ప్రభాతవార్తఃఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు అన్నారు.శుక్రవారం నాగారం మున్సిపాలిటీలోని ల్యాండ్ మార్క్ కన్వెషన్ హల్‌లో రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని 11 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఏర్పాటు చేసిన 1460 సీసీ కెమెరాలను ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు భద్రత పెంపొందించడంలో,నేరాల నివారణలో నేర కార్యకలాపాలను నిరోధజంచడంలో సీసీ కెమెరాల పాత్ర అనేకం అన్నారు.సురక్షితమైన సమాజాన్ని సృష్టించడంలో దర్యాప్తులో సీసీ కెమెరాలు చాలా సహాయపడుతాయని అన్నారు.సమాజ భద్రతను ప్రోత్సహించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.సీసీ కెమెరాల సహాయంతో రాచకొండ పోలీసులు అనేక సంచలనాత్మక కేసులను గుర్తించడంలో విజయం సాధించారన్నారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కాలనీ,గ్రామ పెద్దలు ముందుకు రావాలని సమాజ భద్రతా విషయంలో ఈ సీసీ కెమెరాలు అవసరమని అన్నారు.ఈకార్యక్రమంలో డిసిపి పద్మజా,ఏసిపిలు మహేష్, చక్రపాణి,నరేందర్‌గౌడ్,సిఐ శ్రీనివాస్,ఎస్ఐలు నాగరాజు,లక్ష్మణ్,హరిప్రసాద్,వెంకటేష్ పాల్గొన్నారు.

పోషణ పక్షం విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: పోషణ అభియాన్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి 22 వరకు నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, స్త్రి శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం ముఖ్యంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై, పోషణ ట్రాకర్‌లో లబ్దిదారుల రిజిస్ట్రే షన్లపై అవగాహన, పోషణ లోపం ఉన్న పిల్లల ు గుర్తించి పర్యవేక్షణతో కూడిన అ నుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. . ఈనెల 8 నుంచి 22 వరకు ఆ పోషగా పక్షం జిల్లా వ్యాప్తంగా పోషణ పక్షం కార్యక్రమాల ు నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాల ు వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డీపీవో జయసుధ, డీఆర్డీవో శ్రీనివాస్, డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, డీఎఫ్‌ఓ జ్ఞానేశ్వర్, పలు శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
స్పీకర్ ప్రసాద్‌కుమార్

మర్పల్లి ఏప్రిల్ 11ప్రభాతవార్త:ప్రజాసంక్షేమం,గ్రామాల అభివృద్ధి కాంగ్రేస్ పార్టీలక్షమని వికారాబాద్ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ గడం ప్రసాద్‌కుమార్ అన్నారు.మర్పల్లి మండలంలోని పలుగ్రామాల్లో వేసిన సీసీ రోడ్లను ఆయన ప్రారంబించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలిందని రాష్ట్రం దివాల తీసిన అన్ని సంక్షేమ పథకాలను అమలుచేస్తుమరోవైపు,గ్రామాలఅభివృద్ధిచేస్తున్నామని తెలిపారు.అద్వానంగా ఉన్నరోడ్లనిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజురి చేయడం జరిగిందన్నారు.మర్పల్లిరోడ్డు నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు మంజురిచేయడం జరిగిందన్నారు.గ్రామాల్లో అన్నిమౌలిలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫి,ఉచిత విద్యుత్,సబ్సిడి గ్యాస్,ఉచిత ప్రయాణ,రైతులకు పంట పెటుబడి వంటి పలు సంఇఏమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.కోంశట్టిపల్లి సన్నబియం పథకాన్ని ప్రారంబించారు. ఈసమావేశంలో పార్టీఅధ్యక్షులు సురేష్‌యాదవ్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి,గ్రాంధాలయ మాజి అధ్యక్షులుకొండల్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రవెంధర్,మండల మహీళ అధ్యక్షులు లక్ష్మి, నాయకులు శంకరయ్యగౌడ్, నర్సింలు, సుబాష్‌యాదవ్,రాములుయాదవ్,కలిమొద్దీన్ మదుగు రామేశ్వర్,రఫి, రాచన్నమైనారీంట సెల్ అధ్యక్షులు నసీరోద్దీన్,నాగేష్, ప్రబాకర్,గోపాల్ ,లడ్డు, మునిరోద్దీన్, తాసిల్దాం మునిరోద్దీన్, ఎపిడిఒ రాజమల్లయ్య,ఎంపిఇఒ లక్ష్మికాంత్,పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
వికారాబాద్‌జిల్లాప్రతినిధి,ఏప్రిల్ 11, ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీల విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జిల్లా వె నుకబడిన తరగతుల సంక్షేమశాఖఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల ు ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అన్నారు. మహిళలకు విద్య ను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు.
సామాజికకార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్య ను అందించేందుకు పాఠశాలల ు ప్రారంభించి విద్య ను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషిచేశారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డిబిసిడిఓకే. ఉపేందర్, డిఎస్సిడబ్ల్యూఓ మల్లేశం, సిపిఓ వెంకటేశ్వర్లు, డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్‌ఓవెంకటరమణ, ఏబిసిడిఓ, భీమరాజు, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్.
రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబాపూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్దపీట వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ...కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండా విద్య, సమానత్వం ద్వారానే సామాజిక,ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబాపూలే ఆలోచన విధానాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచర సావిత్రి బాయి పూలేకు గురువుగా మారి ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతోమంది మహిళలకు సావిత్రిబాయిచే విద్య నేర్పించారన్నారు.నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.
అనంతరం అదనపు కలెక్టర్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అదికారి రమేష్ గీసిన మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. చిత్ర పటాన్ని గీసిన రమేష్‌ను వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదికారి సంగీత, బీసి సంక్షేమ అదికారి కేశరాం, పిడి మెప్మా మల్లీశ్వరి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, నాయయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అధికారులు

దశలవారీగా ఆరు గ్యారంటీల అమలు

- రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి,
- మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్



లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ ఛీఫ్‌విప్ డా.పి.మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్,పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ ఎంపి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి,పలువురు నాయకులు.అభికారుల దృశ్యం

శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 11, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా ప్రభుత్వంపై భారం పడుతున్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను దశల వారీగ సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్,ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లి సమీపంలోని ఎస్ఎన్ఆర్‌లో కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ప్రభుత్వ ఛీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌లు కలిసి 389 మంది లబ్దిదారులకు సుమారు 4కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌లు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఘటకేసర్ మండలంలోని 116మందికి, కాప్రా మండలంలోని 36మందికి, మేడ్చల్ మండలంలోని 52మందికి, మూడుచింతలపల్లి మండలంలోని 25మందికి, మేడిపల్లి మండలంలోని 102మందికి, శామీర్‌పేట మండలంలోని 58మందికి కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను వారు అందజేశారు. ఈ సందర్భంగ రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీ సంక్షేమ పథకాలను దశలవారీగ అమలుకు సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తూ ఉన్నారన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, వంటగ్యాస్, ఇళ్లకు 200యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, మహిళలకు వంటగ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు, ప్రతి నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగ సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందించటానికి కృషి చేస్తుందన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని, ప్రభుత్వ ఛీఫ్‌విప్ మహేందర్‌రెడ్డితో కలిసి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభివృద్ధితో పాటు, పేదలకు సంక్షేమ పథకాల అమలుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించటానికి పేదల పక్షాణ ఉంటామని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, శామీర్‌పేట, ఎంసిపల్లి మండలాల తహసీల్దార్లు యాదగిరిరెడ్డి, వెంకటనర్సింహ్మారెడ్డి,మరికొందరు తహసీల్దార్లు, మేడ్చల్ నియోజకవర్గ ఎ.,బి బ్లాక్‌ల కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు కె.కృష్ణారెడ్డి, టిఆర్ రవీందర్‌గౌడ్, డి.వెంకటేశ, గడ్డం రమేశ్, పి.బాలనర్సింహ్మ, పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకున్న
రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్ పి.మహేందర్‌రెడ్డి



శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ ఛీఫ్‌విఫ్ పి.మహేందర్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు వజ్రేశ్‌యాదవ్,జైపాల్‌రెడ్డి,చైర్మన్.పి.లక్ష్మినారాయణ తదితరులు

శామీర్‌పేట,ఏప్రిల్11,ప్రభాతవార్తదేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామిని జాతర,బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట మున్సిపాల్టీ దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామిని ఆయన దర్శించుకున్నారు. జాతర, బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నందున పూర్ణకుంభంతో పి.మహేందర్‌రెడ్డికి బ్రాహ్మణ వేద పండితులు ఆలయంలోకి స్వాగతం పలికారు. ఆయనకు వెంట పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డిలకు ఆలయ చైర్మన్ పెండెం లక్ష్మినారాయణ, దర్మకర్తలు ఎ.భారతి, ఎన్.హరిగోపాల్, వి.మురళీగౌడ్, జి.హరికృష్ణ, బి.సంజీవరెడ్డి, టి.జగదీశ్‌గౌడ్, దేవాలయ అర్చకులు,మెంబర్ కె.సీతారామచార్యులు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు వర్కారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందాళ రాము, కాంగ్రెస్ నాయకులు మన్నె బిక్షపతి, గట్టు ప్రదీప్‌కుమార్, మిర్యాలకర్ సాయికుమార్, యూత్‌కాంగ్రెస్ నాయకులు వి.శశాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు. శుక్రవారం అదే విధంగ జాతర సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. బ్రహ్మోత్సవాలు జాతరను పురస్కరించుకుని భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీసీతామరామస్వామిని దర్శించుకున్నారు.

మంచి నీళ్లు మహా ప్రభో..

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మంచి నీళ్లు మహ ప్రభో అంటూ శుక్ర వారం ఖాళీ బిందెలతో తండా లో నిరసన చేపట్టారు మైసమ్మ తండావాసులు.ఈ నిరసన ప్రదర్శన ముఖ్య మంత్రి స్వంత నియోజకవర్గ కేంద్రంలో చేపట్టడం అధికారుల పనితనానికి అద్దం పడుతుంది. మండల పరిధిలోని బుర్రి తండా గ్రామ పంచాయితీ పరిధిలోని మైసమ్మ గడ్డ తండా వాసులు ఏడాది కాలంగా తాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆవేదన వ్యక్తంచేశారు. పలుమార్లు అధికారులకు మొరపెట్టు కుంటున్న పట్టించు కోవడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో విసిగి వేసారి తండాలోనే ఖాలి బిందెలతో నిరసన చేపట్టారు. తండాలో గతంలో యున్న రెండు బోర్లు వట్టి పోవడం తో తాగు నీటి కై తండా వాసులు కేవలం మిషన్ భగీరథ ద్వార సరఫరా అయ్యే మంచి నీటి పైనే ఆధార పడ్డట్టు వాపోయారు. తండాలో యున్న మంచి నీటి ట్యాంకు శుభ్రంగా లేనందువల్ల దాని ద్వార సరఫరా అయ్యే మిషన్ భగీరథ నీరు త్రాగడానికి తండా వాసులు ఇష్ట పడడం లేదు. తండాలో మొత్తం 50 కుటుంబాలు నివసిస్తున్నాయని ఇప్పటికైన అధికారులు స్పందించి నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని లేనిచో ఖాళీ బిందెలతో మండల కార్యాలయ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాఘవేందర్ ను వివరణ కోరగా తండా లో నీటి సరఫరాలో ఇబ్బంది యున్న మాట వాస్తవమే అన్నారు. గతంలో తండాలో వేసిన రెండు బోర్లు వట్టి పోయాయని ఆయన తెలిపారు. తండా ను సందర్శిస్తున్నట్టు తెలుపుతూ నిరంతర నీటి సరఫరాకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్టు ఏఈ తెలిపారు.

గ్రామపంచాయతీ కార్మికుల ఆందోళన

శామీర్‌పేట,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:అలియాబాద్ గ్రామపంచాయతీ వద్ద పారిశుద్య కార్మికులు, సిబ్బంది ఆందోళన బాట పట్టారు. గత నాలుగు నెలల నుంచి వేతనాలు అందక పోవటంతో వారు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామపంచాయతీ వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్,సిబ్బంది వేతనాలు అందక నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామపంచాయతీ వర్కర్స్‌కు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడుతుండటంతో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో గ్రామంలో వార్డులను, ప్రధాన రోడ్లను పరిశీలిస్తే ఎక్కడి చెత్త అక్కడే అనే విధంగ తయారు కావటంతో గ్రామస్థులు కూడ వారికి వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. పలువురు నాయకులు కూడ పార్టీలకు అతీతంగ మద్దతు పలికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.
అలియాబాద్ గ్రామంలో శనివారం తెల్లవారు జామున శ్రీసీతారామచంద్రస్వామి రథోత్సవ ఊరేగింపు, జాతర ఉన్నందున గ్రామపంచాయతీ వర్కర్లు నిరసలు చేపట్టటంతో గ్రామపంచాయతీ వర్కర్స్‌కు మద్దతు తెలిపి తమ పూర్తి సహకారం ఉంటుందని జాతరకు సహకరించాలని కోరటం జరిగిందని ఒక్క రో

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

వెంకటేశ్వర పెరుమాల్ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో 200 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవ స్థానంలో జరుగుతున్న కుంభాభిషేకంలో పాల్గొన్న భక్తులకు కోరిన కోర్కెలు నెరవేరాలని,తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్వామి వారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. శుక్రవారం మోండా డివిజన్ శివాజి నగర్‌లోని శ్రీవెంకటేశ్వర పెరుమాల్ దేవ స్థానంలో జీర్ణోద్ధారణ అష్ట బంధన మహా సంప్రోక్షణ ముగింపువేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటిడి నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన శ్రీశ్రీశ్రీ గోవింద రామానుజ జీయర్ స్వామి ఆశీస్సులు పొందడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆంలయ రినోవేషన్ కమిటీ చైర్మన్ వై. నర్సా రెడ్డి, ఆలయ ఈఓ కె.సత్యమూర్తి, మెంబర్లు వంగ సురేశ్, అజయ్ యాదవ్, కసిరెడ్డి, పింజరల్ల మురళీ యాదవ్, మంద సురేశ్, రాయ్ వెంకటేష్, కె.ఎం.గోవిందన్, పి.అంజనేయులు యాదవ్, మైసాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాలా అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

రామారావునగర్‌లోని నాలా పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తా

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావునగర్‌లోని నాలా పనులను స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.1.30 కోట్ల వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సహకారంతో నాలా విస్తరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా లోతట్టు ప్రాంతాలైన రామారావునగర్‌లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని నాలా శాశ్వత పరిష్కారంగా ఎమ్మెల్యే కృష్ణారావు కృషితో నాల సమస్య నుంచి విముక్తి కలిగిందని అన్నారు. అదేవిధంగా జరిగే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.రబోయే వర్షాకాలం వరకు పనులు పూర్తికావాలని సూచించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు నాగుల సత్యం, రామారావునగర్ అధ్యక్షులు వవెంకటయ్య యాదవ్, ఆవుల సంజీవ, ముక్తార్, సాంబశివ, సత్యనారాయణ, కరుణాకర్, యోగిరాజు స్వామి పాల్గొన్నారు.

సీతాఫల్‌మండిలో బస్తీబాట



బస్తీలలో పర్యటిస్తున్న బీజేపీ నేతలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్తః బీజేపీ నగర నాయకుడు రాచమల్ల కృష్ణమూర్తి ఆధ్వరనయంలో సీతాఫల్‌మండిలో బస్తీబాట కార్యక్రమాన్ని జరిపారు. బస్తీలలో తిరుగుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం జరుపుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశ అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. మహాత్మ జ్యోతీరావు పూలే జయంతిని పురస్కరించుకొని సీతాఫల్‌మండిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర నేతలు మేకల సారంగపాని, కనకట్ల హరి, అజయ్, ప్రభుగుప్త, సతీష్ ముదిరాజ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

రేపు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్‌చౌహాన్, చిత్రంలో రాజేష్‌నాయక్ తదితరులు

సైఫాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈ నెల 13వ తేదీన సాయంత్రం 3 గంటలకు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద 'వక్ఫ్ బచావో మార్చ్' పేరిట ధర్నా నిర్వహిస్తునా న్నమని తెలంగాణ విద్యార్థి, ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టి సంఘాలు తెలిపాయి. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘాల నాయకులు వెంకటేష్, రాజేష్‌నాయక్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు పేదవర్గాలకు వ్యతిరేకంగా ఉన్నాయని, ముఖ్యంగా ముస్లింల భూములను, ఆస్తులను దోపిడీ చేసేందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించారు. కేంద్రం అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెట్టెందుకు దేశాన్ని పర్సనల్ లా వ్యక్తులకు అమ్మెస్తుందని విమర్శించారు. ముస్లింలకు భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛలో భాగమైన వక్ఫ్ భూములపై పెత్తనం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇచ్చిన ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

నాలా పూడికతీత పనుల పరిశీలన

అడ్డగుట్ట,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: అడ్డగుట్ట ఏ,సి-సెక్షన్లలో కొనసాగుతున్న నాలా పూడికతీత పనులను శుక్రవారం బిఆర్ఎస్ నేత లింగాని శ్రీనివాస్ పర్యవేక్షించారు. కార్పోరేటర్ లింగాని ప్రసన్న అదేశాల మేరకు నాలా పూడికతీత పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తయ్య గౌడ్, దేవయ్య, ఇస్మయిల్,రామప్ప తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆదర్శాలను పాటించాలి : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

గన్‌ఫౌండ్రి,ఏప్రిల్ 11ప్రభాతవార్త: మహాత్మాజ్యోతిరావుపూల్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాలు అట్టడుగు వర్గాలఅభ్యున్నతికి,నాయమైన సమాజ స్థాపనకు అంకితం చేసినట్లు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శ్లాఘించారు.తెలంగాన నాన్‌గజిటెడ్ కేంద్రసంఘం,హైదరాబాద్ టిఎన్‌జిఓ సంయుక్త ఆద్వర్యంలో నాంపల్లి గృహా కల్ప ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావుపూల్,అంబేద్కర్‌లు సమాజ శ్రేయస్సు కొరకు తమ ప్రాణాలను సైతంత్యాగం చేసినట్లు చెప్పారు.ఎమ్మెల్సీ కొదండరామ్,ఎం.డి ఫహిముద్దీన్‌ఖురేషీలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రతియేటా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మెగా రక్తదానం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. టిఎన్‌జిఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీలు మాట్లాడుతూ...వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఉద్యోగులు వచ్చి ఉదారంగా రకానతన్ని దానం చేసినట్లు చెప్పారు.సేకరించిన రక్తాన్ని ఎం.ఎస్.జె,ఓజిహెచ్, కింగ్‌కోఠి,ఐపిఎం తలసేమియా సిక్లే సెల్ సోసైటికి రక్తనిల్వ కేంద్రాలతో కలిసినిర్వహించడం జరిగిందన్నారు .సేకరించిన రక్తాన్ని ముఖ్యంగా తలసీమియా రోగులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంజరుగుతుందన్నారు. వైద్యులు,వ్యాలంటీర్లు,టిఎన్‌జిఓ యూనిట్ యూనియన్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజిటెడ్ ఉద్యోగుల అధ్యక్షులు ఎల్లూరి శ్రీనివాస్,సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులుఎం. సత్యనారాయణ గౌడ్,కస్తూరి వెంకటేశ్వర్,కొండల్‌రెడ్డి,టిఎన్‌జిఓ సిటి అధ్యక్షులు ఎంబి కృష్ణాయాదవ్,హైదరాబాద్‌జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కె.శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,తెలంగాణజిల్లా అధ్యక్షులుఅశోక్,లక్ష్మన్,విజయ్,రాజీవ్‌రెడ్డి,వెంకటేశ్వర్ లతోపాటు హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు జె.బాల్‌రాజ్,ఉమర్‌ఖాన్,ముకిమ్‌ఖురేషీ,ఖలీద్‌ఖాన్, కిరణ్ రెడ్డి,సత్యనారాయణ,సీమాముజీబ్,సయ్యద్ అసదుద్దీన్ తదితరులుపాల్గొన్నారు.

మెగా రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి,ప్రూట్స్ అందచేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

గిరిజన లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

సైఫాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరిగే క్యాబినేట్ విస్తరణలో గిరిజన లంబాడీ సామాజికి వర్గంలో ఒకరికి మంత్రి పదవి కల్పించాలని గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు సమాఖ్యల రాష్ట్ర కారవర్గ సమావేశాల్లో అమోదించిన పలు తీర్మానాలను శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమాఖ్య జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్‌నాయక్ తెలిపారు. నియోజవర్గాల పునర్‌విభనలో గిరిజన జనాభాను రాష్ట్ర యూనిట్ ప్రాతిపదికన కాకుండా జిల్లాల ప్రాతిపదికన విభజించి ఎమ్మెల్యేలు, ఎంపిలుగా అవకాశం కల్పించాలని, రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను వేర్వేరుగా విభజించి గిరిజనుల కోసం స్వయం ప్రతిపత్తికతో కూడిన ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజనులు నివసిస్తున్న గ్రామపంచాయితీలను రెవిన్యూ గ్రామ పంచాయితీలుగా గుర్తించి అభివృద్ధి చేయాలని, గిరిజన, ఆదివాసీలకు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి

అల్వాల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తన బాధ్యతన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భూదేవినగర్‌లో 25లక్షలు, మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లి శ్రీదాం కాలనీలో 88లక్షలు వ్యయంతో చేపట్టనున్న బాక్స్ డ్రైన్ పనులను స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతతంగా పని చేయడం తన బాధ్యతని తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఓల్డ్‌అల్వాల్ అంబేద్కర్ నగర్ వద్ద ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు దోలి రమేష్, అనీల్ కిషోర్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే : సత్యం

జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలతో నివాళులర్పిస్తున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

హైదరాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు.శుక్రవారం పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ దాస్యం కంటే సామాజిక దాస్యం పైనే మనం ముందుగా పోరాడాలని తెలిపిన ఆధునిక తొలి సామాజిక విప్లవకారుడు పూలే అని అన్నారు. భారతీయ సామాజిక విప్లవోద్యమ పితామహుడని, మొట మొదటి మహాత్మా ,సత్యాగ్రహి మహాత్మా జోతిరావ్ పూలే అని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశంలో సామాన్యమానవునికీ అణిచివేయబడ్డవారికీ, పీడితులకు, తాడితులకూ, భారతీయ స్త్రీకి ఒక కొత్త యుగోదయాన్ని ప్రకటించిన మొదటి భారతీయుడు మహాత్మా జోతిరావ్ పూలే అన్నారు.సాంఘీక సమానత్వం, సామాజిక న్యాయం,హేతుజ్ఞానం ఆధారాలుగా సమసమాజ స్థాపనే లక్ష్యంగా పోరాటం చేసిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో కేవీ గౌడ్ , చామకూరు రాజు, బొమ్మ రఘురాం నేత ,జెల్ల నరేందర్, జ్ఞానేశ్వర్ వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ యాదవమిత్ర కాలనీకి చెందిన రవి కుమార్‌కు రూ.60.వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, నాయకులు సురేష్‌గౌడ్, పాపయ్య యాదవ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు

బండ్లగూడ కార్పొరేషన్‌లో కలుషిత నీటి సరఫరా

- ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు
- ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం : జల మండలి మేనేజర్

నార్సింగి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో కలుషిత నీటి సరఫరా చేయడంపై బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలో సాయి బాలాజీ నగర్, ఇండస్ వ్యాలీ, కేకే నగర్ ప్రాంతాలలో కలుషిత నీరు సరఫరా అయ్యింది. ఈ విషయంను తెలుసుకున్న బిఆర్ఎస్ బిజెఎంసి అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు సంఘటనా స్థలానికి వెళ్లి నాల్లాల నుంచి వస్తున్న నీటిని పరిశీలించారు. బాటిల్‌లో పట్టుకున్నారు. అనంతరం జల మండలి మేనేజర్‌ను అక్కడికి పిలిచి కలుషిత నీటి సరఫరాను చూపించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులారా హడావుడీ పనులు చేపట్టి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం మానుకోండని హితవు పలికారు. హిమాయత్ సాగర్ జలాశయంలో పెద్ద ఎత్తున డ్రైనేజి కలుస్తుందని, ఆ నీటిని తాగేందుకు సరఫరా చేయవద్దని బిఆర్ఎస్ ఆది నుంచి వ్యతిరికించిందన్నారు. అయినా వినకుండా పంతానికి పోయి అదే నీటిని శుద్ది చేసి వదులుతామని సరఫరాను చేశారు. తీరా చూస్తే ఆ నీరు నలుపు రంగు, వాసనతో రావడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రచారంపై పెడుతున్న దృష్టి ప్రజల ప్రాణాలపై పెట్టడం లేదని ఆరోపించారు. రంగు నీళ్లు వస్తున్నాయని స్వయంగా జల మండలి మేనేజర్ ఒప్పుకున్నారని, ఇక నుంచి ఈ రంగు నీరు సరఫరా కాకుండా జాగ్రత్త పడుతామని హామీనిచ్చారని నాగరాజు వివరించారు. కాంగ్రెస్ నాయకులు గొప్పలకు పోవద్దని, ప్రజల మధ్యకు వచ్చి పరిశీలించి మాట్లాడాలని హితవు పలికారు. ఇకపై రంగు మారిన నీరు, వాసనతో కూడిన నీరు సరఫరా అయితే జల మండలి కార్యాలయంను ముట్టడిస్తామని, పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో కలుషిత నీరు సరఫరా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బిజెఎంసి బిఆర్ఎస్ నాయకులు, ప్రజల దృశ్యం

చేయూత మైగ్రేషన్ పెన్షన్‌దారుల వెరిఫికేషన్‌పై అవగాహన

నార్సింగి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : చేయూత పర్మనెంట్ మైగ్రేషన్ పెన్షన్ దారుల వేరిఫికేషన్‌పై వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లకు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అవగాహన కల్పిం చారు. శుక్రవారం సాయంత్రం కార్పోరేషన్ కార్యాల యంలో సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ అర్హులకు మేలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. మన బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో ఎంత మంది మైగ్రేషన్ పెన్షన్ దారులు ఉన్నారో పూర్తి వివరాలు సేకరించాలని సిబ్బం దికి సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి న్యాయం చేసేలా మనవంతు సహకారం చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, ఆర్ఓ శివకుమార్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తది తరులు పాల్గొన్నారు.

ఒక్షిత్ హిల్‌వ్యూ కాలనీలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

జీడిమెట్ల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారంలో ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీవాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీలో పర్యటించి డ్రైనేజి సమస్యను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో కలిసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందలేదన్నారు. ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, పల్లి నరేష్ రెడ్డి, కృష్ణ గౌడ్, సురేందర్, రామానాయుడు, శ్రీధర్, విజయ్, కుమార్, సాగర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పెరుమాల్ దేవాలయంలో కొంతం దీపిక పూజలు

కంటోన్మెంట్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: సికింద్రాబాద్ శివా జి నగర్‌లోని శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ దేవాల యంలో శు క్రవారం జరిగిన కుంబాభిషేకంలో మోం డా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వై.నర్సా రెడ్డి, ఈఓ సత్యమూర్తి, మెంబర్లు వంగ నరేశ్, అజయ్ యాదవ్, కసిరెడ్డి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

పలు ర్యాంక్‌లు సాధించిన కార్తీక్‌కు అభినందనలు

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ఖైరాబాద్ తహశీల్దార్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచే స్తున్న టీ. కార్తీక్ 2024 జూన్‌లో నిర్వహించిన సీనియ ర్ అకౌంటెంట్‌లో 29వ ర్యాంక్ సాధించారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి గ్రూప్ -4లో 97వ ర్యాంక్‌ను సాధించారు.గ్రూప్ -2లో 296 ర్యాంక్‌ను, గ్రూప్ -3లో 227వ ర్యాంక్‌ను సాధించడంతో కార్తీక్ ను పలువురు అభినందించారు.

సిపిఐ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు

సైఫాబాద్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతి రావ్‌పూలే 198వ జయంతి ఉత్సవాలు శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లోగల సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగ పాల్గొన్న సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్‌పావని పూలే చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు పూలే దంపతులు చేసిన సేవలు మరువలే నివని కొనియాడారు. ఆ దంపతులను ఆదర్శంగా తీసు కుని ప్రతి ఒక్కరూ సేవలకు పూనుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు కమతం యాద గిరి, స్టాలిన్, పడాల నళిని తదితరులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో డా.బిఆర్ అంబేద్కర్ జ్ఞాన సభ

-అంబెడ్కర్ వాదులంతా పాల్గొని జయప్రదం చేయాలని

జై భీం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ పిలుపు

యాచారం ఏప్రిల్11,ప్రభాతవార్త :

యాచారం మండలం నందివనపర్తి గ్రామం లోని జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో 134 వ అంబెడ్కర్ జయంతి ఉత్సవాలను మరియు యూత్ అసోసియేషన్ యొక్క సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రోజున సాయంత్రం ఆరు గంటలకు డా బి ఆర్ అంబెడ్కర్ జ్ఞాన సభ ను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సమత సైనిక్ దళ్ జాతీయ కన్వీనర్ మార్వల్ దిగంబర్ కాంబ్లే ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నట్లు పలువురు తెలిపారు.శుక్రవారం అధ్యక్షులు మరాటి వివేక్ మాట్లాడుతూ ...అణగారిన వర్గాల ప్రజలు సామాజిక ఆర్థిక స్వేచ్ఛ సమానత్వంతో ప్రతి ఒక్కరు జీవించాలని అనుక్షణం తపించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబెడ్కర్ అని అభిప్రాయపడ్డారు భవిష్యత్ తరాలకు అంబెడ్కర్ యొక్క స్ఫూర్తిని తన జాతుల కొరకు తను చేసిన కృషిని రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తరతరాలకు అందించే లక్ష్యంగా అంబెడ్కర్ యొక్క భావజాల వ్యాప్తికి అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలన్న ఉద్దేశ్యం తో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు వెనకబడిన వర్గాలను చైతన్య పరుస్తూ సమాజం పట్ల సేవా భావాన్ని కలిగించేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నటువంటి మా యూత్ అసోసియేషన్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి గాయకులు గోరటి రమేష్ మరియు కళాబృందం , మాల మహానాడు నాయకులు, ప్రజా ప్రతినిధులు , అంబెడ్కర్ సంఘాల నాయకులు విచ్చేస్తున్నారని ప్రజలు అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సుల్తాన్‌షాహిలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

యాకుత్‌పుర,ఏప్రిల్ 11 ప్రభాతవార్త : పాతబస్తీ సుల్తాన్‌షాహిలో శుక్రవారం నవతరం గిణి సోసియో కల్చరల్,యూత్ వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు జరిగాయి.గోల్కొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎం. కుమార్,మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్‌తో పాటు పలువురుశ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బి.కరంజయ్,ప్రవీన్ మిశ్ర,పి.లక్ష్మణ్,సునీల్ తివారి,ప్రవీన్, బల్లు,ఎం. అరుణ్ కుమార్,జె.మహేష్,నరేష్ అవస్థి,కె.సురేష్,రాజు,నవతరంగిని సంస్థ అధ్యక్షులు ఎం.ప్రేమ్‌రాజ్‌లు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందుకున్న డిప్యూటి కమిషనర్

అత్తాపూర్ ఏప్రిల్ 11,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఆస్తి పన్ను వసూలు రికార్డు స్థాయిలో కావడంతో శుక్రవారం బంజరా హిల్స్ కొమ్మరాం భీమ్ భవన్‌లో నగర కమిషనర్ ఇల్లంబర్తి చేతులు మీదగా రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ప్రశంసా పత్రాన్ని ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ....గత సంవత్సరంలో 51.3 కోట్ల కలెక్షన్ వసూల్ అయితే ఈసారి 53.33 వసూలు చేయడంతో పాటు 2 కోట్లు అదనంగా రాబట్టినట్లు తెలిపా రు.కమిషనర్ ఇల్లంబర్తీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని మరింత నిబద్ధతతో పని చేసి మరిన్ని రికార్డులను సాధిస్తామని తెలిపారు.ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు ,టాక్స్ ఇన్స్‌పెక్టర్లు, బిసిలు, ఎఎంసి,జిహెచ్ఎంసి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సొంత డబ్బులతో పోచమ్మ గుడి నిర్మాణం

-భూమి పూజ చేసిన సునీత దయానంద్.

శంషాబాద్. ఏప్రిల్ 11, ప్రభాతవార్త :

శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని శాతం



రజతోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ 25 ఏండ్ల క్రితం ఆవిర్భవించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి లక్షలాధిగా హాజరై విజయవంతం చేయాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే రజతోత్సవ సభ ఈనెల 27న నియోజకవర్గంలోని ఎల్కతుర్తి జరుగుతుందని ఈ సభలో రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గురించి దిశా నిర్దేశం చేయనున్నట్లు వివరించారు.కావున ఈ ప్రాంతం నుండి లక్షలాధిగా ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు తదితరులు ఉన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : బడుగు,బలహీనవర్గాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 10వ వార్డులో పార్టీ నాయకులు, మండల కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యవర్మ,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య ఆధ్వర్యంలో జరిగిన జై బాపూ,జైభీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రిజర్వేషన్లు ఎత్తివేయడంతో పాటు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందని మండిపడ్డారు.ప్రజల హక్కులను కాలరాయాలని చూస్తున్న బిజెపిని రాష్ట్రంలో లేకుండా తరిమికొట్టాలన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడం కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యనారాయణ, లావణ్యసది, రాజు, శ్రీనివాస్, బూరుగు కిష్టస్వామి, సంజీవరెడ్డి, పిల్లి తిరుపతి ఉన్నారు.

తరుగు పేరుతో రైతులను దోపిడీ చేయొద్దు

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ మల్లిఖార్జునరెడ్డి

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నేతలు

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో రైతులను దోపిడి చేస్తే ఊరుకోమని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తుంటే ధాన్యం మిల్లర్ల దగ్గరికీ వెల్లగానే తాలు, నూక అని సాకులు చెబుతూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఈ విషయంలో ఎందుకు చొరవ తీసుకోవడం లేదో ప్రజకు సమాదానం చెప్పాలన్నారు. రైతులు దోపిడీకి గురైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొజ్జ హరీష్,థామస్,మేకల వికాస్,రాజునాయక్,గోపగోని అరవింద్‌తో పాటు తదితరులు ఉన్నారు.

జనాభా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య

ర్యాలీ నిర్వహిస్తున్న బిసి నాయకుల దృశ్యం

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : రాష్ట్రంలో బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం అమలు చేసినవిధంగానే దేశ వ్యాప్తంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం జనాభా ప్రకారం రిజర్వేషన్‌లు అమలు చేయాలని సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున మహాత్మ జ్యోతిరావుపూలే 198వ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించి ఫంక్షన్‌హాల్‌లో బిసి చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో బిసి నాయకులు సత్యనారాయణ, రాజు, సది, శ్రీనివాస్, దొడ్డి శ్రీనివాస్, సంతోష్, అనంతస్వామి, పచ్చిమట్ల రవిందర్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

ధూళిమిట్ట, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : మండలంలోని తోర్నాల అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ చేర్యాల ప్రాజెక్ట్ దూళిమిట్ట మండల సూపర్‌వైజర్ రేణుక ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధన్యాలు, ఆకు కూరల ప్రాముఖ్యత వాటితో ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవాలో తెలియజేశారు. గర్భిణీలు, బాలింతలు ఆహారంలో ఆకుకూరలు,చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ఇంటింటా గృహసందర్శన చేసి పోషకాహారంపై వివరించారు.అనంతరం మూడేళ్లు దాటిన పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రణవి,ఉపాధ్యాయులు రాజు,ఏఎన్ఎం రమ్య,సీఆర్పీ ఉమాదేశి,అంగన్వాడీ టీచర్ గౌతమి,ఆశా అరుణ ఆయా సులోచన పాల్గొన్నారు.

తోర్నాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాలో ఘనంగా మహాత్మాజ్యోతిరావు పూలె జయంతి వేడుకలు

పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న శంకర్

పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చేబర్తిలో...


చేర్యాలలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి...

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: మహాత్మాజ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలను జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆయన సేవలను కొనియారు. సిద్దిపేటలోని పాత బస్తాండు సమీపంలోగల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతి భా పూలే : శంకర్ ముదిరాజ్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి భా పూలే అని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ అన్నారు. మహాత్మాజ్యోతిభాపూలే 198వ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్తాండు సమీపంలో గల మహాత్మాజ్యోతి భా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన జీవితాలలో అక్షర జ్యోతులు వెలిగించిన మహనీయుడు మహాత్మాజ్యోతి భాపూలే అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి వేణు, నరేష్, గుండ్ల జనార్ధన్, వెంకట్, గోనె మార్కండేయులు, పద్మ, సురేష్, సంతోష్, శ్రీనివాస్, కనకరాజు, శ్రీనివాస్‌రెడ్డి, యాదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి భా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్తాండులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, యాదగిరి, పూజల గోపికృష్ణ, గయాజు ద్దీన్, ఏర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో...

మర్కుక్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త): విద్య విప్లవ కారుడు జ్యోతిబాపూలే వెనుకబడ్డ వర్గాలు అక్షరమే ఆయుధంగా ముందుకు సాగాలని ఉద్యమం చేపట్టారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, నాయకులు గర్నెపల్లి కృష్ణమూర్తి అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా చేబర్తి గ్రామంలో జ్యోతిబా పూలే,సావిత్రిబాయిపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, నాయకులు గందమల్ల చంద్రం, తిరుపతి, ఈశ్వర్, బాలకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

చేర్యాలలో...

చేర్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలేనని జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో పూర్మ ఆగంరెడ్డి,దాసరి శ్రీకాంత్,మంచాల చిరంజీవులు,బండి శ్రీనివాస్,మల్లిగారి నర్సింహులు తదితరులు ఉన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో...

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, చింతల విజయ్, గుస్క రామదాసు, శ్రీరాం వెంకటేశ్, చంద శ్రీకాంత్, గుస్క వాసంతి, గోవర్ధన్, కమలాపురం రమేష్, ఎనమల్ల యాదమ్మ, కాటం సత్తయ్య, నీరటి శ్రీనివాస్ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...

ఎమ్మార్పీఎస్-టిఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంగడి బజార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్,మల్లిగారి శ్రీనివాస్, గద్దల మహేందర్, రామగళ్ళ నాగరాజు, భూమిగారి మధుకర్,దామోదర్,రాజేశ్వర్ యాదయ్య, శ్రీకాంత్, తిరుపతి పోశెట్టి, విజయ్ సాయి, చంటి అంబేద్కర్ యువజన సంఘం కుల పెద్దలు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సుఖేందర్‌రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, జంగం రమేష్‌గౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివులు, మైనార్టీ నాయకులు అజ్గర్, మంద నర్సింలు, మన్నె అరుణ్, శ్రావణ్‌కుమార్, మల్లారెడ్డి, నాగరాజు, కొడకండ్ల బాలు, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

సిఐటియు ఆధ్వర్యంలో...

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను సిఐటియు గజ్వేల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, కృష్ణమూర్తి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజులు, మనోజ్ కుమార్,నర్సింలు,వెంకట్‌చారి, కుమారస్వామి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చూపాలి

ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్‌గౌడ్

నర్సాపూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తాచాటాలని ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలో బిజెపి క్రియాశీలక సభ్య సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీని తెలంగాణలో బలోపేతం చేయాలన్నారు. అంతేగాక గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ప్రతి కార్యకర్త ఇప్పటినుండే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి బిజెపి పార్టీ విజయం కోసం పాటుపడాలని ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామునాయక్, బిజెపి మండల అధ్యక్షుడు నీలి నగేష్ ఉపాధ్యక్షుడు బాలు, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, భూ త్ అధ్యక్షులు సాయినాథ్, నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

14న రన్ ఫర్ అంబేద్కర్

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురష్కరించుకుని ఈ నెల 14న ప్రతి సంవత్సరం లాగే ఉదయం 6.30 గంటలకు పట్టణంలోని ఐబి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు రన్‌ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ పేర్కొన్నారు. రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని పురష్కరించుకుని నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమంలో ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దమ్మగల మురహరి, జిల్లా కార్యదర్శి జెల్ల సురేష్, ఎంబీసి జిల్లా అధ్యక్షులు హనుమంతు, జిల్లా దళిత సంఘాల నాయకులు మన్నె యాదగిరి, కట్టెల సదానందం, ప్రకాష్, పోతురాజ్ తరుణ్ పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి, బహుజన మైనారిటీ నాయకులు శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు శ్రీధర్, మహేంద్ర, మైనిరిటీ టీజెఎసి నాయకులు ఎంజి అన్వార్, బహుజన నాయకులు జి మల్లయ్య, ఫోరం ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహ కార్యదర్శి పాండురంగం, మున్సిపల్ కౌన్సిలర్ చిత్తరి యాదగిరి, జగద్గురు రవి దాస్ మోచి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజు మార్కుంది, పట్టణ అధ్యక్షులు కానేరి సాతారాం, టీజెస్ యువత జిల్లా అధ్యక్షులు బహుజన సంఘం నాయకులు పాండు, కిషోర్, డి కిషోర్, హమిలపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వాటర్‌ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం

రామాయంపేట మున్సిపాలిటీ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను శుక్రవారం టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు ఆధ్వర్యంలో నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రభాత రావు మాట్లాడుతూ మెదక్ నియోజవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు గాను ఆయన శంకుస్థాపనలు చేశారని అన్నారు. అందులో భాగంగా మున్సిపాలిటీ ప్రజల దాహార్తి తీర్చడం కోసం ప్రభుత్వం అమృత్ 2.0 పథకం క్రింద రెండు వాటర్ ట్యాంకుల నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, సరాఫ్ యాదగిరి, దేమే యాదగిరి, దోమకొండ యాదగిరి, సుందర్‌సింగ్, పిట్ల ప్రకాశ్, చింతల స్వామి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి

మెదక్ జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎంఆర్ ప్రకాష్

నర్సాపూర్, ఏప్రిల్ 11. ప్రభాతవార్త : ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు పొందవచ్చని జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆర్ ప్రకాష్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్ అధ్యక్షతనలో స్వయం ఉపాధి పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిఎం ఆర్ ప్రకాష్ మాట్లాడుతూ ఇంటర్న్ షిప్ పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వ సహాయంతో తామే స్వయంగా స్థాపించుకొని స్వయం ఉపాధి పొందడానికి చక్కని మార్గమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత యువకులు చదువు మానేసి ఉద్యోగాలులేక ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్పృహలతో ఉన్నారన్నారు. వీరి కోసం ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఉద్యోగులు లేకుండా ఉండాలని పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన నిరుద్యోగ యువత ఆన్లైన్ ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలన్నారు. అంతేగాక వివిధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు ఈ మేరకు గ్రామీణ ప్రాంతా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత నిరాశ చెందకుండా సరియైన స్వయం ఉపాధి పథకాలను ఎంచుకొని స్వయంగా ఉపాధి ఉంది ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సమీరా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి సురేష్ కుమార్, శ్రీనివాస్ అధ్యాపకులు ఆరిఫ్, రుక్మిణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో కార్యాలయానికి కుర్చీల అందజేత

చేర్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : మండల విద్యాశాఖ కార్యాలయానికి 25 కుర్చీలను వైశ్య సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్యగుప్తా శుక్రవారం ఉచితం బహూకరించారు. కార్యాలయంలో ఉపాధ్యాయులు సమావేశాలు ఏర్పాటు చేసుకున్న సమయాల్లో కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంఈవో రచ్చ కిష్టయ్య భద్రయ్యకు తెలపడంతో ఈ సందర్భంగా అందించినట్లు ఎంఈవో తెలిపారు.అనంతరం ఎంఈవోతో పాటు కార్యాలయ సిబ్బంది భద్రయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. మల్యాల వేణు,మోహన్ గుప్తా,సిబ్బంది ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్‌గౌడ్

చేర్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్‌లో భాగంగా మండలంలోని కడవేర్గు గ్రామంలో బీజేపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్‌గౌడ్ కార్యకర్తలతో కలిసి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను,సిసిరోడ్లు,రేషన్ దుకాణాలను సందర్శించారు. అనంతరం సురేష్‌గౌడ్ మాట్లాడుతూ బీజేపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండికొండ శ్రీనివాస్,చల్ల బాల్‌రెడ్డి,బయ్యారపు యాదగిరి,జాలిగామ రమేష్,కాసుల మల్లేశం,గర్నపెల్లి సందీప్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

టివ్యకాస మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్

మాట్లాడుతున్న గొర్రె శ్రీనివాస్

చేర్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త : మండలంలోని వీరన్నపేట గ్రామ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు గత సంవత్సరం నుండి కూలీ డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని వెంటనే కూలీల పెండింగ్ వేతనాలను చెల్లించాలని టివ్యకాస మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వీరన్నపేటలో పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పని చేస్తున్న ప్రదేశంలో తాగునీరుతోపాటు ఎలాంటి మౌళిక వసతులు అధికారులు కల్పించడం లేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం కూలీల పొట్ట కొట్టే విధానాన్ని మార్చుకుని 15 రోజుల్లోనే డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఆయనతో గుండ రవీందర్,పొన్నబైన సిద్ధులు, కలమ్మ, లింగమ్మ, చేర్యాల మల్లయ్య,లింగయ్య, పోకల పరశురాములు తదితరులు ఉన్నారు.

ప్రకృతి ప్రసాదించిన వరం తల్లిపాలు : సిడిపిఓ

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త : తల్లిపాలతో పిల్లలకు మంచి పోషకాలు లభిస్తాయని తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన వరం లాంటిదని సిడిపిఓ శారద అన్నారు. మండల పరిధిలోని పొన్నాలలో నిర్వహించిన సెక్టార్ లెవెల్ సోషన్‌పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ చిరుధాన్యాలు తీసుకోవాలని పిల్లలకు కూడా చిరుధాన్యాలు వారానికి రెండు సార్లు అందించాలన్నారు. దీంతో అనేక పోషకాలు లభిస్తాయన్నారు. నేటి కాలంలో రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రకృతి పరంగా లభించే పండ్లు , కూరగాయలు తీసుకోవాలన్నారు. బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భవతులు అంగన్‌వాడీలలో అందించే ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సోషల్ పక్వ

బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

ఘట్‌కేసర్‌రూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త: గత 11 సంవత్సరాల ప్రధాని నరేంద్ర మోడీ హయంలో అన్ని రంగాల్లో దేశం పురోగతి చెందుతుందని మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు నానావత్ సురేశ్ నాయక్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ 344, 345 బూత్‌ల్లోశుక్రవారం బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. మూడురోజులపాటు నిర్వహించే స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి మొదటిరోజున ముఖ్యఅతిథిగా బీజేపీ గిరిజన మోర్చా జాతీయ నాయకులు నానావత్ బిక్కునాథ్ నాయక్, మున్సిపల్ పార్టీ ఇంఛార్జీ రాసాల నర్సింగ్‌రావులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని ముత్యాలమ్మ గుడి ఆవరణతో పాటు పలు వీధుల్లో రోడ్లను ఊడ్చి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ గత 11 సంవత్సరాలుగా చేపడుతున్న దేశ అభివృద్ధితో పాటు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలతో కలిసి శ్రమదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ నాయకులు కోన మల్లేశ్, ఉపాధ్యక్షుడు తౌర్య నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రేతి వెంకటేశ్, ఆకాశ్ నాయక్, రాజా రమేశ్, రావుల శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ మహిళ నేతలు

షాబాద్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గిం చాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ ఆదేశాల మేరకు శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో ముంబైబెంగళూరు జాతీయ లింకు రహదారిపై ధర్నా. రస్తారోకో నిర్వహించి, ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. జైభీం, జైబాపు, రాజ్యాం గాన్ని కాపాడుకుందామంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్రాం, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పామెన శ్రీజ్యోతి బింభరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ...కేంద్రప్రభుత్వంగ్యాస్‌ధరలను పెంచి మహిళలకు ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెంచిన గ్యాస్ ధరలను బేషరతుగా తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాలు రబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేసి, మహిళల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. మహిళలు ఖాళీగ్యాస్ సిలిండర్లతో నిరసన తెలిపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏబ్లాక్ అధ్యక్షురాలు అనితారెడ్డి, ఏబ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అశ్విని, మండల పార్టీ అధ్యక్షురాలు స్వరూప, సీనియర్ నాయకురాలు సమత, శైలజ, లలిత, అరుణ, కవిత, లక్ష్మి పాల్గొన్నారు.

పేదోళ్ల ఇంట సన్నబియ్యం పండగ

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్11 : ఒకప్పుడు నిరుపేదలు దొడ్డు బియ్యం మాత్రమే తెచ్చుకొని తినేవారని, కేవలం పండగ పూట మాత్రమే సన్నబియ్యంకొనితినేవారని కానీకాంగ్రెస్ ప్రభుత్వహయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలువ వల్ల ప్రతిరోజు నిరుపేదలకు ఇంట్లో పండగేనని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని 17వ వార్డులోని రేషన్‌కార్డు లబ్దిదారు మంజుల ఇంట్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితర స్థానిక నాయకులు సన్నబియ్యం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాష, నాయకులు కృష్ణారెడ్డి, కె.చెన్నయ్య, మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, సయ్యద్ ఖదీర్, జాంగీర్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ః సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్

కీసర,ఏప్రిల్11,ప్రభాతవార్తః నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన ఆకుల సుభాష్‌కి సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం పేదలసంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కుటుంబాలకు కొండంత అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదల ప్రజలు లబ్ది పొందుతున్నారని అన్నారు. అనారోగ్యం కారణంగా బాధపడుతూ మెరుగైన వైద్య సేవలను పొందు తున్నారని, ఎదలకు సీఎం సహాయ నిధి వరంలాంటిదన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, పేద ప్రజలకు భరోసా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. అనార్యోగంతో ఎవరైనా ఇబ్బందులు పడితే నా శాయశక్తులా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్, మండల కాంగ్రెస్ సేవా ధళ్ అధ్యక్షులు జనగా మహేందర్ భూపతి, బి బ్లాక్ అధ్యక్షులు మహేష్‌గౌడ్, నాయకులు చుంచు మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టిడబ్ల్యూజేఎఫ్‌లో 200 మంది జర్నలిస్టుల చేరికలు

రంగారెడ్డి అర్బన్,ఏప్రిల్11,ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యలపై (టిడబ్ల్యుజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ భవిష్యత్తులో పెద్ద ఎత్తున జర్నలిస్టులను ఏకతాటిపై తీసుకొచ్చి బలమైన ఉద్యమం నిర్వహించబోతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుమామిడి సోమయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య అన్నారు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఎస్ఎన్ గార్డెన్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సైదులు జిల్లాకు సంబంధించిన కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు ఈసభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టులో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐజేయు మరియు 143 నుండి ఫెడరేషన్ యూనియన్ లో చేరడానికి మంచి స్పందనలభించింది.

రెండు యూనియన్లకు చెందిన వివిధ నియోజకవర్గాలు, మండలాల పలువురు జర్నలిస్టులు ఆయా సంఘాలకు రాజీనామా చేసి టిడబ్ల్యూజేఎఫ్ లో దాదాపు 200 మందికి పైగా చేరారు ఐఎఫ్ డబ్ల్యుజె జాతీయ కార్యదర్శి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ బి. దేవేందర్ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ నరేష్ ,నరసింహారెడ్డి ,ఆంజనేయులు అలుగొండ శ్రీనివాస్, లక్ష్మణ్ పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు..టియూడబ్ల్యూజే ఐజేయు, 143 సంఘాల, నుండి రాజీనామా చేసి చేసిన వారిలో రంగారెడ్డి జిల్లా వార్త స్టాఫ్ రిపోర్టర్ రఘుపతి, సూర్య దినపత్రిక జిల్లా రిపోర్టర్ గణేష్, దిశ రిపోర్టర్ సురేష్ , వార్త అర్బన్ స్టాఫర్ సిర్సవాడ చంద్రశేకర్ లతో పాటు జిల్లా వ్యాపితంగా సుమారుగా రెండు వందల మంది జర్నలిస్టులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ సంఘం లో చేరారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్

జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు

పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్ నాయకులు

నందిగామ లో

నందిగామ ఏప్రిల్ 11 ప్రభాతవార్త : అణగారిన బీసీల ఆత్మగౌరవం కోసం, హక్కుల సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడు మహాత్మా శ్రీ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నందిగామ మండల కేంద్రంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్రగారి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందిగామ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్ పలువురు బిఆర్ఎస్ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం దాసరి శ్రీశైలం యాదవ్, నేరెళ్ల బాల్ రెడ్డి,దార సురేష్, బుడ్డగొల్ల ఈశ్వర్, మొరుసు నరసింహులు, ఈటపాండు, తప్పుడు నర్సింలు, చెన్నగల్ల శ్రవణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నందిగామఏప్రిల్ 11 ప్రభాతవార్త : మారుతున్న కాలంలో వెనుకబడిన బీసీలంతా హక్కుల సాధనకోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని బిసి నాయకుడు, నందిగామ మండల సదరు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సదర్‌శ్రీనివాస్‌యాదవ్‌అన్నారు. నందిగామమండలకేంద్రంలోని వీం బ్రహ్మేంద్రస్వామి దేవాలయం ప్రాంగణంలో బిసి సేన కార్యవర్గ సమావేశం బిసిసేనఅధ్యక్షుడుమారుతి ఆధ్వర్యంలోజరిగింది.

ఈసభకు ముఖ్యఅతిథిగాహాజరైనశ్రీనుమాట్లాడుతూఅణగారిన బిసిల ఆత్మగౌరవం కోం,హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగంచేసినమహాత్మ జ్యోతిరావుపూలే, చదువులతల్లి సావిత్రిబాయి పూలే, బహుజన రాజ్యాధికారం కోసం సర్వస్వం తనజీవితాన్ని ధారబోసినడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌లు చూపిన మార్గంలో నడుచు కోవాలనిసూచించారు. జాతీయ బిసిసేన అధ్యక్షుడు బి.కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్,జిల్లా యువజన అధ్యక్షుడుశివ, శేఖరప్ప,వరలక్ష్మి,భాగ్యలక్ష్మి, వెంకటేష్,జలజ, నందిగామమండల అధ్యక్షులు గోదా ఆంజనేయులు ,ఉపాధ్యక్షులు నర్సింలు, గంగిశెట్టి ప్రవీణ్ లు ఉన్నారు.

పరిగిలో..

పరిగి,ఏప్రిల్11ప్రభాతవార్త: జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా శుక్రవారం పరిగి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ... సమాజం లో కుల వివక్ష, అంటరాని తనం పై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులను, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి బా పూలే అని, విద్యతోనే మనిషికి జ్ఞానమని, జ్ఞానంతోనే సంపదని, సంపద లేకపోతె సమాజంలో గుర్తింపు లేదని సందేశాన్ని ఇచ్చి, బహుజనుల్లో వెలుగు నింపిన మహనీయుడని, పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బిఎంపి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్, జేఏసీ జిల్లా నాయకులు ముకుందనాగేశ్వర్, చేర్కుసత్తయ్య, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్రకార్యదర్శి,భారత్ ముక్తి మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీదోమమండలఅధ్యక్షులు రవీందర్, భీమా, అంబేద్కర్ సంఘాల నాయకులు వెంకట్, రాములు, శంకర్, రమేష్, గణేష్, పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి ఏప్రిల్11,ప్రభాతవార్త: తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు మాత్మ జ్యోతిరావు పూలే 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూలే, అంబేద్కర్ జ్ఞాన జాతర వ్యవస్థాపక అధ్యక్షులు జి సుధాకర్,మాజీ జెడ్పిసి పద్మ నరసింహ, తలకొండపల్లి మాజీ సర్పంచ్ఎరు మాళ్ళలలిత జోతయ్య, కాంగ్రెస్ పార్టీనాయకులు డేవిడ్, నరసింహ,సురేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పోతు గంటికృష్ణ,కుమార్,కిరణ్, నరసింహ, చంద్రయ్య,టిఆర్ఎస్ నాయకులు విటల్,పాండు,ఈశ్వర్, బిజెపి నాయకులు శ్రీశైలం,కుమార్,మహేష్ ఉన్నారు.

షాద్‌నగర్‌లో..

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 11 : విద్య, హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతి లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ తాలుకా కన్వీనర్ జాకారం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ కమిషనర్ సునీత, బీసీ సంఘం నేతలు ప్రశాంత్, వరలక్ష్మీ, దళిత విభాగం నాయకులు జనార్ధన్, బాదేపల్లి సిద్ధార్థ, జాంగారి రవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.చెన్నయ్య, లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైనదని, కుల, లింగ వివక్షతకు తావు లేకుండా సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని, వారి ఆలోచనే కాంగ్రెస్ పాలనకు స్ఫూర్తి అని తెలిపారు. వేల కోట్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. జ్యోతిరావు పూలే విదేశీ విద్యా పథకం ప్రారంభించి బడుగు, బలహీన వర్గాల బిడ్డలకు అత్యున్నత విదేశీ విద్యను అందిస్తుందని తెలిపారు.

కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆడబిడ్డలకు పెళ్లికి సాయం చేస్తున్నామని, బాల్య వివాహాలు కట్టడి చేసి సామాజిక మార్పుకు నాంది పలుకుతుందని తెలిపారు. పూలే జయంతి సందర్భంగా ఆ మహానీరుడి సేవలు స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవుదామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అగ్గనూరు బస్వం, రాజేందర్ రెడ్డి, గూడ వీరేశం, దంగు శ్రీనివాస్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీం, లంకాల సురేష్ రెడ్డి, మాధవులు యాదవ్, మేకల వెంకటేష్, ప్రదీప్ కుమార్, నాగమణి, మంగ మధు, సింగపాగ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్

షాద్‌నగర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. అదే స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే సామాజిక ప్రగతి సాధ్యమని అన్నారు.

సాగునీరు, ఉచిత విద్యుత్, రైతు బందు, పంట కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని అన్నారు. పేదల్లో కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక భరోసా పెంచిందన్నారు. పూలే స్ఫూర్తితో తొలి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాజ్యలక్ష్మీ, నాయకులు దేవేందర్ యాదవ్, రఘునాథ్ యాదవ్, చింటు, కానుగు అనంతయ్య, పిల్లి శేఖర్, చీపిరి రవి యాదవ్, ఒగ్గు కిశోర్, గౌస్ జానీ, అల్లాడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :

సమాజ సంస్కర్త, విద్యా ప్రబోధకుడైన మహాత్మా జ్యోతిరావుపూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం కొత్తూర్ పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలేజయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూలే విగ్రహానికిపూలమాలలువేసిఘనంగా నివాళు లర్పించారు .

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....జ్యోతిరావుపూలే సమానత్వం, విద్యాహక్కు, దళితులు, మహిళల అభ్యున్నతికి పోరాడిన గొప్పయోధుడు, వారి ఆశయాల్ని నేటి తరానికి పరిచయం చేయడం మన బాధ్యత అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, సోమ్లానాయక్, సీనియర్ నాయకులు బ్యాగరి యాదయ్య, జె.శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌గౌడ్, జె.జంగయ్య, జె.శివ. శివచారి, బండి శ్రావణ్, రవినాయక్, కె.శంకర్, శ్రీనివాస్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, బండి కృష్ణ, రాఘవేందర్‌యాదవ్, రాజశేఖర్, సాగర్, కుమార్‌యాదవ్ ఉన్నారు.

జిల్లేడు చౌదరిగూడలో..

జిల్లేడు చౌదరిగూడ,ఏప్రిల్ 11, ప్రభాతవార్త : జిల్లేడు చౌదరి గూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హఫీజ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యతి రావుపూలే గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. అక్షర జ్ఞానాన్ని సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన తెలిపారు. సర్పంచ్‌ల సంఘం మాజి అధ్యక్షులు బాబురావు , రాములు ,జబ్బార్ ,కొండి యాదయ్య ,వెంకటేష్ పటేల,అక్రమ్ ,మల్లేష్, నర్సిములు, ధీమ గణేష్ ,సత్యం,నరేష్,మోతిలాల్ ,శివరాజ్ ,ఉమ్మర్,బాబయ్య,ఇస్మాయిల్,జానీ,అంజయ్య,గొల్ల శ్రీను,బాలరాజు,కరీం, పాల్గొన్నారు.

కొడంగల్‌లో..

కొడంగల్‌రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త ః మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలని అంబేద్కర్ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే 198వజయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహిళల విద్యాభివృద్ధికిసావిత్రిబాయి ఎన్నోసేవలు అందించారని కొనియాడారు. నేటి సమాజంలో మహిళలకు గౌరవం దక్కుతుందంటే సావిత్రిబాయి కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసంఘాల అధ్యక్షుడు రమేశ్‌బాబు, బుస్స చంద్రయ్య, అడ్వకేట్ వెంకటయ్య, కే.దస్తప్ప, కూర వెంకటయ్య, ఇస్వప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు, వెంకటయ్య, సూర్యనాయక్, తలారి శేఖర్, అన్నారం సాయిలు, వెంకట్, దశరథ్, వెంకటేశ్, జగన్‌మోహన్ ం పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్, ఏప్రిల్ 11,ప్రభాత వార్త : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిప్పళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించిన నాయకులు.. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్,సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్ ,బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మూడ రవి,బీసీ సంక్షేమ సీనియర్ నాయకులు చందోజి,మాలె మల్లేష్,పూలే విగ్రహ దాత కంటేకార్ తిరుమలేష్,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్,బీజెపి పార్టీ మండల అధ్యక్షుడు మహేష్,ఎమ్మార్పీఎస్ నాయకుడుసిద్దిగారి దాసు,నాయకులు రవీందర్ రెడ్డి,రామచంద్రయ్యా,జేందర్ గౌడ్,గంజి చంద్రశేఖర్,ప్రవీణ్ గౌడ్,శ్రీకాంత్,రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

మేడ్చల్, ఏప్రిల్ 11. ప్రభాతవార్త ః జ్యోతిరావు పూలే జయంతిని మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణ పరిధిలోని చెక్‌పోస్టు వద్దగల ఆయన విగ్రహానికి వివిద పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేడ్చల్ మున్సిపల్ బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి,మున్సిపల్ పార్టీఅధ్యక్షురాలు శైలజా హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్,మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, కౌడే మహేష్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, వివిద పార్టీల నాయకులు శేఖర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, దేవేందర్‌రెడ్డి, వెంకటేష్, పుష్పారెడ్డి, ప్రేమ్‌దాస్, వంశీరెడ్డి, శ్రీకాంత్, రాఘవరెడ్డి, రవిబాబు, సంజీవ గౌడ్, కృష్ణారెడ్డి, లింగం, నరేందర్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి విజయరామారావు, స్థానిక ప్రధాన చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగానిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే గొప్పతనం గురించి వివరించారు. సిపిఎం నాయకులు బుస్స చంద్రయ్య, ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, మల్లప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్,ఏప్రిల్11,ప్రభాతవార్త: సామాజిక సంస్కర్త జ్యోతిరావుపూలే అందించిన సేంలు చిరస్మరణీయమని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘటకేసర్ పట్టణంలో శుక్రవారం సామాజిక తత్వవేత్త-ఉద్యమకారుడుమహాత్మా స్వర్గీయ జ్యోతిరావుపూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

మహాత్మా జ్యోతిరావుపూలే అడహాక్ కమిటీ కన్వీనర్-మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్దజరిగిన కార్యక్రమంలో పావని జంగయ్యయాదవ్‌తోమున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్‌యాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మత్స్యసొసైటీ జిల్లా డైరక్టర్ మెడబోయిన వెంకటేశ్, మాజీ కౌన్సిలర్లు షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు బర్ల అంజనేయులు, బొక్క ప్రభాకర్‌రెడ్డి,గడీలసంజీవరెడ్డి,రహిముద్దిన్,సల్లూరి నర్సింగ్‌రావు, విబి.వెంకటనారాయణ, కంచర్ల వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొరుబోతునాగరాజు,యూత్‌కాంగ్రెస్‌అధ్యక్షులుబొక్కసంజీవరెడ్డి, నాయకులు కశవపట్నం అంజనేయులు, సిరాజుద్దిన్, మెడబోయిన నరేశ్,నర్సింగ